క్లుప్తంగా

కులగణన సర్వేను త్వరగా పూర్తి చేయాలి



సర్వేను పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి బి.వెంకటమరణ

యలమంచిలి: కులగణన సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ ఈఈ, మండల ప్రత్యేకాధికారి బి.వెంకటమరణ కోరారు. పెనుమర్రులో జరుగుతున్న కులగణన సర్వేను మంగళవారం ఆయన పరిశీలించారు. ఇప్పటికే 80 శాతం సర్వే పూర్తయ్యిందని, మిగిలిన 20 శాతం కూడా త్వరగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కవురు గోపి, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు పాకా సూర్యనారాయణ, హౌసింగ్ ఏఈ కె.రాజారామ్, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ మాతా బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో అంబరీష్ సేవలు అభినందనీయం



ఆర్డీవో అచ్యుత్ అంబరీష్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న తహసీల్దార్

నరసాపురం: ఆర్డీవో ఎం.అచ్యుత్ అంబరీష్ సేవలు అభినందనీయమని నరసాపురం తహసీల్దార్ షేక్ సయ్యద్ ఫాజిల్ అన్నారు. రిపబ్లిక్ డే వేడుకల్లో ఆర్డీవో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బెస్ట్ సర్వీస్ అవార్డు అందుకున్న సందర్భంగా మంగళవారం తహసీల్దార్‌తో పాటు కార్యాలయ ఉద్యోగులు ఆర్డీవోను కలసి అభినందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అంబరీష్ నిత్యం ఉద్యోగుల్లో స్ఫూర్తిని నింపుతూ విధులు సక్రమంగా నిర్వర్తించటానికి తోడ్పాటు అందిస్తారని చెప్పారు. ఆర్డీవో అంబరీష్ మాట్లాడుతూ విధులను సక్రమంగా నిర్వర్తిస్తే గుర్తింపు వస్తుందని చెప్పారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ విధులు నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమంలో డీటీ నాగదేవి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి



పరీక్షిస్తున్న డాక్టర్ దినేష్

మొగల్తూరు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వి.బాబ్జిరాజు సూచించారు. మంగళవారం మండలంలోని కొత్తపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. శిబిరంలో డాక్టర్ టి.గణేష్‌బాబు(చిన్నపిల్లల వైద్యులు), డాక్టర్ ఎం.విజయలక్ష్మి (స్త్రీల వ్యాధి నిపుణులు), డాక్టర్ టి.వాసు (కంటి వైద్య నిపుణులు) రోగులను పరిక్షించారు. శిబిరానికి సుమారు 326 మంది రోగులు హాజరు కాగా, వారికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మరో 56 మంది రోగులకు కళ్లజోళ్ళు అవసరమని గుర్తించినట్లు డాక్టర్ దినేష్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లోకం నాగలక్ష్మి, సచివాలయ, ఆసుపత్రి సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతిలో సంగీతం ఓ భాగం



పెనుగొండలో త్యాగరాజ కీర్తనలు ఆలపిస్తున్న మహిళలు

పెనుగొండ: శాస్త్రీయ సంగీతం భారతీయ సంస్కృతిలో ఓ భాగంగా నిలిచిపోయిందని త్యాగరాజ గాన సభ అధ్యక్షురాలు డాక్టర్ కలిదిండి అన్నపూర్ణ అన్నారు. మంగళవారం పెనుగొండ బజారు రామాలయంలో త్యాగరాజ గాన సభ సమితి ఆధ్వర్యాన నిర్వహించిన సంగీత సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కలిదిండి అన్నపూర్ణ, గుత్తిన అన్నపూర్ణ పలు త్యాగరాజ కీర్తనలు ఆలపించి ఆకట్టుకున్నారు.

పాలకొల్లులో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

పాలకొల్లు సెంట్రల్: కేంద్ర ప్రభుత్వ పథకాలు అందరికీ అందించడమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యమని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ యర్రంశెట్టి పద్మారావు అన్నారు. మంగళవారం పట్టణంలోని బంగారు వారి చెరువు గట్టు, రామయ్య హాలు ప్రాంతంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బీఆర్ఎస్ శేషాద్రి, బీజేపీ కాకినాడ జిల్లా ఇన్‌చార్జ్ రావూరి సుధ తదితరులు పాల్గొన్నారు.

ఆసరాతో రూ.173 కోట్లు రుణమాఫీ



వైఎస్సార్ ఆసరా.. మనసారా సభలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు

- మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు
- తూర్పుపాలెంలో వైఎస్సార్ ఆసరా.. మనసారా సభ
- భారీగా తరలి వచ్చిన డ్వాక్రా మహిళలు

పెనుగొండ: ఆచంట నియోజకవర్గంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి వైఎస్సార్ ఆసరా పథకంతో రూ.173 కోట్లు డ్వాక్రా రుణమాఫీ చేశారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. తూర్పుపాలెంలో ఆసరా.. మనసారా 10 రోజుల కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. నియోజకవర్గంలోని 52 వేల మంది డ్వాక్రా మహిళలకు మొదటి విడతలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు ఇచ్చిన హామీ మేరకు నాల్గో విడత సొమ్ములు విడుదల అనంతరం తూర్పుపాలెంలో ఆత్మీయ విందు ఏర్పాటు చేసి, చీరలు పంపిణీ చేశారు. దీంతో నలుమూలల నుంచి వచ్చిన డ్వాక్రా మహిళలు, కార్యకర్తలు,



ఆత్మీయ విందు స్వీకరించమంటూ అభివాదం చేస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

అభిమానులతో తూర్పుపాలెం కిక్కిరిసిపోయింది. మార్టేరు – ఆచంట రహదారి దిగ్బంధనంగా మారింది. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మేడపాటి షర్మిలా రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో పేద కుటుంబాలకు మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు సొంత ఖర్చులతో అండగా నిలుస్తున్నారని కొనియాడారు. సీఎం జగన్ బాటలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు నడుస్తున్నారని అటువంటి నాయకులను మరోసారి ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ గుబ్బల తమ్మయ్య మాట్లాడుతూ పేద వర్గాలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు సీఎం జగన్ అన్నారు. చిత్తశుద్ధితో 50 శాతం మహిళలకు పదవులు అందించిన సీఎం జగన్‌కు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ సీనియర్ అడ్వకేట్ పి.పద్మావతి, ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, పెనుమంట్ర జెడ్పీటీసీ కర్రి గౌరీ సుభాషిణీ, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ మామిడిశెట్టి కృష్ణవేణి, ఏపీ ఉమెన్ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ బొక్కా అరుణ, సర్పంచ్‌లు కోట సరోజని, మట్టా కుమారి, చుట్టుగుళ్ల పూర్ణిమ, గొట్టుముక్కల సోనియా రాణి, గుబ్బల ఉషారాణి, గుడాల శిరీష, ఇళ్ల చంద్రిక, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కుటుంబానికి అండగా నిలిచారు



కేవలం డ్వాక్రా రుణ మాఫీయే కాక, మా పిల్లలకు అమ్మఒడితో, తండ్రికి ఆరోగ్యశ్రీతో, కంటి వెలుగుతో కుటుంబానికి సీఎం జగన్ అండగా నిలిచారు. పాలమూరు డ్రెయినేజీ నిర్మాణం ద్వారా మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు స్థానిక సమస్యను పరిష్కరించారు.

– పి.స్పందన, పాలమూరు, పెనుమంట్ర మండలం

అభివృద్ధి బాటలో నడిపారు



రాష్ట్రాన్ని సీఎం జగన్, నియోజకవర్గాన్ని మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు అభివృద్ధి బాటలో నడిపారు. గతంలో జన్మభూమి కమిటీలకు చేయి తడపందే పనులు అయ్యేవి కావు, నేడు వలంటీర్లు కుటుంబ సభ్యుల్లా పథకాలు అందిస్తున్నారు. వైఎస్సార్ ఆసరాతో అప్పులు తీరాయి.

– నక్కా మరియమ్మ, కొడమంచిలి, ఆచంట మండలం

'ఆసరా.. మనసారా' ఉత్సవానికి తరలి వెళ్లిన డ్వాక్రా మహిళలు

పెనుమంట్ర: ఆచంట నియోజకవర్గం తూర్పుపాలెంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆధ్వర్యాన 10 రోజుల పాటు జరిగే 'ఆసరా.. మనసారా' దశ ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు పెనుమంట్ర మండలం నుంచి సుమారు 1,400 మందిపైగా డ్వాక్రా అక్కచెల్లెమ్మలు తరలి వెళ్లారు. మండలంలో 32 గ్రామ సంఘాలు ఉండగా, 1,365 గ్రూపులు పనిచేస్తున్నాయి. ఇందులో 13,650 మంది సభ్యులుగా ఉన్నారు. ఇందులో 1,163 అర్హత గల సంఘాలకు నాలుగు విడతలుగా రూ.43 కోట్లకు పైగా అక్కచెల్లెమ్మల ఖాతాలో జమ అయింది. దీంతో 10 రోజుల పాటు జరిగే దశ ఉత్సవ సంబరాలకు ప్రతిరోజూ మండలం నుంచి 1,500 మంది హాజరై ఉత్సవాల్లో ఆనందాన్ని పంచుకోవాలని నిర్ణయించుకుని హాజరవుతున్నారు.

ఈవీఎంలపై నేటి నుంచి అవగాహన సదస్సులు

పోడూరు: ఈవీఎంలు, వీవీపాడ్‌లపై బుధవారం నుంచి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ఆర్‌వీ కృష్ణారావు తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటలకు పోడూరు-1, మధ్యాహ్నం 2 గంటలకు పోడూరు-2 సచివాలయాల వద్ద, ఫిబ్రవరి 1వ తేదీన ఉదయం గుమ్మలూరు-1, మధ్యాహ్నం గుమ్మలూరు-2, 2వ తేదీన ఉదయం కవిటం-1, మధ్యాహ్నం కవిటం-2, పి.పోలవరం, 3వ తేదీన ఉదయం జగన్నాథపురం, మధ్యాహ్నం పండిత విల్లూరు, తూర్పుపాలెం, మినిమించిలిపాడు గ్రామ సచివాలయాల వద్ద అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ తెలిపారు.

ఆడుదాం ఆంధ్ర.. ఓ బృహత్తర కార్యక్రమం

చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



నరసాపురంలో విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాలు రాష్ట్రంలో ఓ బృహత్తర కార్యక్రమమని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మంగళవారం స్థానిక వైఎన్ కళాశాలలో నరసాపురం నియోజకవర్గస్థాయి పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఎమ్మెల్యే ముదునూరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాలను గ్రామ, వార్డు, మండల, నియోజకర్గ స్థాయిల్లో విజయవంతంగా నిర్వహించుకున్నామని చెప్పారు. నియోజకవర్గ స్థాయిలో సత్తాచాటిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో పోటీల్లో కూడా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. చివరిగా రాష్ట్రస్థాయిలో కూడా పోటీలు నిర్వహించి ప్రతిభ గల క్రీడాకారులను వెలికితీయడం ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. నరసాపురం ఆర్డీవో ఎం.అచ్యుత్ అంబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వం రూ.55 కోట్లు ఈ కార్యక్రమానికి ఖర్చు పెడుతుందని చెప్పారు. రూ.12 కోట్లు విజేతలకు బహుమతులు అందించడానికి వ్యయం చేస్తున్నట్లు వివరించారు. యువత శారీరకంగా ధృడంగా ఉండటానికి క్రీడలు దోహదం చేస్తాయన్నారు. క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ నియోజకవర్గస్థాయి పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందించారు. మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, తహసీల్దార్లు ఎస్కే ఫాజిల్, అనితకుమారి, ఎంపీడీవోలు ఎస్వీ రమణారావు, యు.బాబ్జి, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, కౌన్సిలర్లు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర' విజేతలకు బహుమతులు

పాలకొల్లు సెంట్రల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న 'ఆడుదాం ఆంధ్ర' ఆటల పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని నియోజకవర్గ స్థాయి 'ఆడుదాం ఆంధ్ర' చైర్మన్, మున్సిపల్ కమిషనర్ బీఆర్ఎస్ శేషాద్రి అన్నారు. సోమవారం రాత్రి మున్సిపల్ కార్యాలయంలో 'ఆడుదాం ఆంధ్ర' విజేతలకు బహుమతుల అందజేశారు. కమిషనర్ శేషాద్రి మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయి ఆటలు పోటీలు ముగిసాయన్నారు. ఇక్కడి విజేతలు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. బాలికల విభాగంలో క్రికెట్ యలమంచిలి, వాలీబాల్ యలమంచిలి, బ్యాడ్మింటన్ పాలకొల్లు పట్టణం, కబడ్డీ యలమంచిలి, ఖోఖో పాలకొల్లు పట్టణం జట్లు విజేతలుగా నిలిచాయి. బాలుర విభాగంలో క్రికెట్ యలమంచిలి, వాలీబాల్ యలమంచిలి, బ్యాడ్మింటన్ పాలకొల్లు పట్టణం, కబడ్డీ పాలకొల్లు పట్టణం, ఖోఖో యలమంచిలి మండల జట్లు విజేతలుగా నిలిచాయని చెప్పారు. విజేతలకు షీల్డ్‌లు, మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పాలకొల్లు, పోడూరు ఎంపీడీవోలు సంగాని వెంకటేశ్వరరావు, కన్నమ్మ, టీపీవో కె.వీరబ్రహ్మం, ఆర్‌వో వి.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



పాలకొల్లులో బహుమతులు అందుకున్న విజేతలు

వైఎస్సార్ సీపీ విజయానికి శ్రమిద్దాం



పెంటపాటి కృష్ణను అభినందిస్తున్న గుడాల గోపి

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ విజయానికి నాయకులు,కార్యకర్తలు అహర్నిశలు శ్రమించాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. పట్టణంలోని 3వ వార్డు ఇన్‌చార్జ్‌గా పెంటపాటి కృష్ణను నియమించారు. ఈ సందర్భంగా వార్డు నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న మూడు నెలలు ప్రతి ఒక్కరికీ కీలక సమయమని, అవసరమైతే సొంత పనులు వాయిదా వేసుకుని వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకుని వారికి నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ సందర్భంగా పెంటపాటి కృష్ణకు గుడాల గోపి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. జేసీఎస్ 2 కన్వీనర్ మోర్త గిరీష్, పార్టీ నాయకులు తీపర్తి నాగశ్రీను, జుత్తిగ రమేష్, ముంగండ సురేష్ పాల్గొన్నారు.

ఎంపీడీవో త్రిశూలపాణి సేవలు ఆదర్శనీయం



త్రిశూలపాణిని సన్మానిస్తున్న ఎంపీపీ వెంకటరమణ, ప్రజాప్రతినిధులు

యలమంచిలి: ఎంపీడీవోగా మండల ప్రజలకు చివటం త్రిశూలపాణి అందించిన సేవలు ఆదర్శనీయమని ఎంపీపీ రావూరి వెంకటరమణ అన్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా తూర్పు గోదావరి జిల్లాకు వెళ్తున్న ఎంపీడీవోను మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ ఆధ్వర్యాన ప్రజాప్రతినిధులు, అధికారులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో త్రిశూలపాణి చిత్తశుద్ధితో పనిచేశారని కొనియాడారు. పార్టీలకు అతీతంగా నాయకులను ఒకే తాటిపై నడిపించి మండలాభివృద్ధికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావు, సర్పంచ్‌ల చాంబర్ మండల అధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహారావు, వైస్ ఎంపీపీలు గొల్లపల్లి శ్రీనివాసరావు, కొప్పాడి శ్రీనుబాబు, సొసైటీ అధ్యక్షుడు చివటపు నాగేశ్వరరావు, గుర్రాల వెంకట్రావు, నాయకులు బోనం బులి వెంకన్న, ఉచ్చుల స్టాలిన్, మంద హరికుమార్, చల్లా విశ్వేశ్వరరావు, సర్పంచ్‌లు చిలుకూరి సుబ్బారావు, దంగేటి రాజమణి, మేడిది విజయ జ్ఞానమణి, తహసీల్దార్ మాతా సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

అందుబాటులో ఎరువులు, పురుగు మందులు



మొగల్తూరులో ఎరువును విరజిముతున్న రైతు

మొగల్తూరు: రైతులకు అవసరమయ్యే ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయాధికారి అబ్దుల్ రహీమ్ తెలిపారు. మంగళవారం మొగల్తూరులోని నక్కావారిపాలెం, పాలకమ్మ చెరువు తదితర ప్రాంతాల్లో పర్యటించిన ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. మండలంలో 1,298 ఎకరాల్లో దాళ్వా సాగు చేపట్టినట్లు అంచనా వేస్తున్నామని, ఇప్పటి వరకు సుమారు 700 ఎకరాల్లో వరి నాట్లు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 598 ఎకరాల్లో వరినాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని, రాబోయే రోజుల్లో సాగునీటికి ఇబ్బందులు ఉండవని రైతులకు సూచించామని చెప్పారు. రైతులకు అవసరమయ్యే యూరియా 71 టన్నులు, పోటాష్ 2 టన్నులు, సూపర్ 14.5 టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 20 టన్నులు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులకు సలహాలు, సూచనలు అందించేందుకు సిబ్బంది అందుబాటులో ఉన్నారని, అంతేకాక ఎరువులు, పురుగు మందులను కూడా రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉంచామని, రైతు భరోసా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీఎం జగన్‌కు రుణపడి ఉంటా

పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ సాలా దేవి



పాలకొల్లు ఏఎంసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సాలా దేవి

పాలకొల్లు అర్బన్: దేశంలోనే ప్రప్రథమంగా షెడ్యూలు తెగల సామాజిక వర్గానికి చెందిన తనను నియోజకవర్గ స్థాయి పదవిలో కూర్చొబెట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ సాలా దేవి అన్నారు. ఏఎంసీ చైర్మన్‌గా ఆమె మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఏఎంసీ వైస్ చైర్మన్‌గా పెన్మెత్స వెంకట సత్య సూర్యనారాయణరాజు (డీటీడీసీ బాబు), డైరెక్టర్లుగా కలిగితి సుగుణ సుందర కుమారి, కల్యాణం గంగాధరరావు, వడ్లపాటి సుజన కుమారి, కుసుమే ఝాన్సీ హేమలత, మేళం శేషవేణి, సప్పరపు శంకర పార్వతి, దొమ్మేటి ఏడుకొండలు, మహ్మద్ జరీనా బేగం, మంద హరికుమార్, దొంగ నాగలక్ష్మి, నడపన వెంకట సుబ్బారావు, సనిశెట్టి లీలాభవన్నారాయణ, జమ్ము ముత్యంజయరావు, గుర్రాల వెంకట్రావుకు ఏఎంసీ కార్యదర్శి బాధ్యతలు అప్పగించారు. కార్యక్రమంలో శ్రీ క్షీరారామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు చినిమిల్లి గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్య భారతం

ఆకివీడు: పరిసరాల పరిశుభ్రతతోనే దేశం ఆరోగ్యంగా ఉంటుందని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి అన్నారు. జాతీయ పరిశుభ్రతా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక నగర పంచాయతీ వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ర్యాలీ చేపట్టి ప్రజల్లో అవగాహన పెంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలోని 18 స్లమ్ సమాఖ్యలు ఆయా ప్రాంతాల పరిశుభ్రతకు కృషి చేయాలన్నారు. మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతిరెడ్డి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులు తమ ప్రాంతాల్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలు పరిశుభ్రత పాటించేలా కృషి చేయాలన్నారు. కుళాయిల ద్వారా వచ్చే నీటిని కాచుకుని తాగడం వల్ల చాలా రకాల జబ్బులు దూరమవుతాయని చెప్పారు. కమిషనర్ జీకే మోహన్ పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షలో పరీక్షలు

ఆకివీడు: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు వరం అని చెరుకుమిల్లి సర్పంచ్ నందమూరి ప్రకాశం అన్నారు. మంగళవారం గ్రామంలో రెండో విడత ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. 120 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంటి, ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

జాతి నిర్దేశకుడు మహాత్మాగాంధీ



నరసాపురం బీజీబీఎస్ మహిళా కళాశాలలో గాంధీజీకి నివాళులర్పిస్తున్న సిబ్బంది

నరసాపురం: గాంధీజీ జాతి నిర్దేశకుడని బీజీబీఎస్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ సి.నీరజ అన్నారు. మంగళవారం గాంధీ వర్ధంతిని కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.రజనీకుమారి ఆధ్వర్యాన నిర్వహించారు. జాతిపిత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా నీరజ మాట్లాడుతూ నేటితరం గాంధీ చరిత్రను పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. సత్యం, అహింస మార్గాలతో గాంధీజీ ప్రపంచ దృష్టిని ఆకర్షించారని అన్నారు. రజనీకుమారి మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలు విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

పాలకొల్లు సెంట్రల్: స్థానిక శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘ భవనంలో అధ్యక్షుడు మామిడి వెంకటేశ్వరరావు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీబొమ్మల సెంటర్, మన్యం జగ్గమ్మ సత్రం వద్ద ఉన్న గాంధీజీ, పొట్టి శ్రీరాముల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి రేపాక ప్రవీణ్‌భాను, మాటూరి వీర వెంకట నరసింహమూర్తి, బోగవిల్లి నాగభూషణం, మాగం బాల కొండలరావు, బంగారు బుజ్జి, సలాది జనార్దనరావు, మురహరి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ బాటలో నడవాలి

పెనుగొండ: యువత జాతిపిత మహాత్మా గాంధీ బాటలో నడిచి శాంతియుత సమాజ స్థాపనకు కృషి చేయాలని పెనుగొండ సర్పంచ్ నక్కా శ్యామలాసోనీ అన్నారు. పెనుగొండలో గాంధీజీ వర్ధంతి నిర్వహించారు. మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

శాంతి మార్గంలో స్వాతంత్ర్యం

పాలకొల్లు అర్బన్: శాంతి మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడు మహాత్మాగాంధీ అని అమరజీవి పొట్టి శ్రీరాములు సేవా సమితి నిర్వాహకుడు, కవి కోలాటి పెద్దిరాజు అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా పాలకొల్లు లజపతిరాయపేటలో గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీఖాకొల్లు సాయిబాబా గుప్త, బొల్లా శ్రీనివాసు, అంతర్జాతీయ శిల్పి మరపట్ల ఉదయ్‌కుమార్, గురుబ్రహ్మ అవార్డు గ్రహీత బొక్కా రమాకాంత్, కేవీకే వర్మ, వై.నరసింహరావు, అశోక్‌కుమార్, పాలపర్తి కృపానాథ్ తదితరులు పాల్గొన్నారు.